ఆలయ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే



నవ తెలంగాణ- మిడ్జిల్
ప్రజల సహకారంతో శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మల్లాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రథోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందుకు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు డప్పు వాయిద్యాలతో ఎమ్మెల్యే ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మం డల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు గౌస్, మధు ,మల్లయ్య, వెంకటేష్ గౌడ్, హరి గౌడ్, పర్వతాలు, ఉస్మాను, బంగారు కాంగ్రెస్ పార్టీ నాయ కులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
ఆదివారం | ఫిబ్రవరి 18, 2024 | www.navatelangana.com

బీసీ కులగణనాపై హర్షం



నవ తెలంగాణ - బాలానగర్
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు అనుముల రేవంత్ రెడ్డి , మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్,జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఇటీవల అసెంబ్లీ లో బీసీ కులగనాన పట్ల కీలక నిర్ణయం తీసుకున్నారు బాలానగర్ మండలం కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ పాలమూరు జిల్లా ఓబీసీ జిల్లా చైర్మన్ తిరుపతి అధ్యక్షతన భారీ సంబరాలు చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్,మండల అధ్యక్షులు యాదయ్య, నందీశ్వర,భాస్కర్ గౌడ్,రాఘవేందర్ యాదవ్, గోవర్ధన్ ఇతర నాయకులు పాల్గొని టపాకాయలు కాల్చి,స్వీట్ లు పంచి సంబరాలు జరుపుకున్నారు. జిల్లా ఓబిసి చైర్మన్ తిరుపతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక శాసన సభ్యులు శ్రీ జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

దళిత యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షులుగా పెద్దిగారి రంజిత్



నవతెలంగాణ - వనపర్తి రూరల్
వనపర్తి జిల్లా కేంద్రంలో శనివారం దళిత యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు రవి ప్రసాద్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దళిత యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షులుగా పెద్దిగారి రంజిత్ కుమార్ ఉపాధ్యక్షులుగా చారకొండ బాబు సి.బి.శన్ను ప్రధాన కార్యదర్శిగా జై పార్వతయ్య కార్యదర్శులుగా జయరాములు నూతనంగా ఎన్నుకున్నారు. వారిని ఆయన శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత యూనియన్ వర్కింగ్ జర్నలిస్టు ఏ సామాజిక వర్గానికి ఏ జర్నలిస్టు యూనియన్ కు వ్యతిరేకం కాదని మా హక్కుల సాధన కోసం ఏర్పాటు చేయబడ్డ యూనియన్ మాత్రమేనని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టులు జి రామకృష్ణ ,బండిరాజు ,ఎస్ మన్యం, శివకృష్ణ పాల్గొన్నారు

1098పై విద్యార్థినులకు అవగాహన



నవ తెలంగాణ- పెబ్బేరు
పెబ్బేరు షీ టీమ్, భరోసా టీమ్, సఖి టీమ్, చైల్డ్ లైన్ టీమ్ వనపర్తి శాఖల ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఆడపిల్లల భద్రత , భరోసాపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్, భరోసా టీమ్ సభ్యులు మాట్లాడుతూ, నేటి సమాజంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న వివిధ రకాల లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థల గురించి, డయల్ 100, బాల కార్మిక వ్యవస్థ-1098పై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ ఏకే శ్రీకాంత్ మాట్లాడుతూ ఇలాంటి సామాజిక కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కేతావత్ దశరథ్ నాయక్,గంధం రంగస్వామి,తిరుపతి, ఆర్డీఎస్ సభ్యులు హరికృష్ణ,షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, భరోసా టీమ్ జిల్లా కోఆర్డీనేటర్ శిరీష, కీర్తి, చైల్డ్ లైన్ సభ్యులు అశోక్, కళాశాల విద్యార్థినులు ,తదితరులు పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ చెక్ అందజేత

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి
మండల పరిధిలోని యాపట్ల గ్రామానికి చెందిన శివశంకర్ గత రెండు నెలల క్రితం రోడ్ ప్రమాదంలో మరణించారు. శివశంకర్ కు బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వం ఉండడం వల్ల పార్టీ నియమాల మేరకు మృతుని కుటుంబానికి హైదరాబాదులోని టీఆర్ఎస్ భవన్ లో శనివారం మాజీ రాష్ట్ర హోమ్ మినిస్టర్ మహమూద్ అలీ రూ. 2 లక్షల చెక్కును అందజేసినట్టు గ్రామ మాజ ఉప సర్పంచ్ అజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఘనంగా వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

నవ తెలంగాణ-వంగూరు
వంగూరు మండలంలోని గాజర గ్రామంలో గత రెండు రోజులుగా బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. వెంకటేశ్వర ఆలయాన్ని విద్యుత్ దీపాలతో... పచ్చని మామిడి తోరణాలతో గణపతి పూజ అభిషేకాలు పూజలు చేశారు. అనంతరం శనివారం తెల్లవారుజామున రథోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు ,గ్రామపెద్దలు ,తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి 'డీఎన్ఆర్'

నవతెలంగాణ - ఊరుకొండ
ఎంతోమంది నిరుపేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందించి కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాదారం మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి(డీఎన్ఆర్) బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలుస్తున్నారని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం ఊరుకొండ మండలం జకినాలపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోలే బాలయ్య(60). అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్నారు. అనంతరం మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి రూ.5వేలు, అదేవిధంగా జకినాలపల్లి మాజీ ఉప సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి రూ.3వేలు.. మొత్తం రూ. 8వేలు మృతుడి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ చంద్రయ్య, ఇదమయ్య, పోలే శేఖర్, మహేష్, సైదులు, పోలే జంగయ్య, పోలే మహేష్ పాల్గొన్నారు.

64 మంది వృద్ధులకు రక్త పరీక్షలు

నవ తెలంగాణ-కందనూలు
నాగర్ కర్నూల్ రెడ్‌క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ మండల పరిధిలోని వెంకటాపుర్‌లో వృద్ధులకు సంచార వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సంద్భంగా యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్ మాట్లాడుతు.. నాగర్‌కర్నూల్ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డా. సుధాకర్ లాల్ ఆదేశాల మేరకు సెక్రెటరీ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ కోసం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సంచార వైద్య శిబిరం లో 64 మంది వృద్ధులకు రక్త పరీక్షలు, బీపీ పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి ఉచిత మందులు అందించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ మెంబర్ కృష్ణరావు, వైద్య అధికారులు కేశవులు, వనజ,స్వప్న ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

బీటెక్ విద్యార్థికి ఆర్థిక సహాయం

నవ తెలంగాణ- కందనూలు
క్లాస్మేట్ క్లబ్ ఫౌండర్ శ్రీ వాస రాఘవేందర్ ఆధ్వర్యంలో 21 వేల రూపాయల సేవా కార్యక్రమాలను నిర్వహించారు. బీటెక్ చదువుతున్న బి. తన్మై తేజ్ అనే విద్యార్థికి క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే షాద్‌నగర్ డివిజన్లో 100 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను అందజేశారు. అలాగే గగ్గలపల్లి పాఠశాలలో పది తరగతి చదువుతున్న విద్యార్థులకు మెటీరియల్ అంద జేశారు. అదేవిధంగా చంద్రకళ పాఠశాలకు క్రీడా సామాగ్రిని కూడా అంద జేశారు. కార్యక్రమంలో క్లాస్మేట్ లో ఫౌండర్ శ్రీ వాస రాఘవేందర్, జిల్లా అధ్యక్షుడు కందూరు లక్ష్మణ స్వామి, జిల్లా కోశాధికారి సబ్బు శ్రీనివాసులు,నాగర్ కర్నూల్ అధ్యక్షుడు ఆకారపు విశ్వనాథం, క్లాస్మేట్ క్లబ్ జిల్లా మహిళా కోశాధికారి శ్రీలత ఉమాకాంత్, డివిజన్ మహిళ ప్రధాన కార్యదర్శి శారద శ్రీనివాస్, ప్రతినిధులు ఎస్ లక్ష్మణస్వామి ఎస్ రాము తదితరులు పాల్గొన్నారు.

సిండికేట్ టెండర్లలోనూ... అక్రమాలే ?

మద్యం దుఖనమైన వ్యవసాయ మార్కెట్.సిండికేట్‌గా మారిందని, దళారులు వినియోగ దారులను నిలువునా ముంచుతున్నారని పలువురు ఆరోపించారు. మద్యం అమ్మకాలలో అయితే... కొన్ని షాపులను హోల్‌సెల్ పేరుతో బెల్టు షాపులకే సరుకును విక్రయిస్తారు. ఇక్కడ అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు.వ్యవసాయ మార్కెట్‌లో సైతం దళారుల కనుసైగలో అధికారులు మసులుకుంటూ... గిట్టుబాటకు ధరకు ఎగనామం పెడుతున్నారు. ఇక్కడ వ్యాపారులు సిండికేట్‌గా మారి రైతులను నిలువునా ముంచుతున్నారనే ఆరోపణ లున్నాయి. నియంత్రించే అధికారులు మౌనం పాటిం చడం వల్ల దళారుల ఆగడాలు పెరిగి పోతున్నాయని రైతులు అన్నారు. దీంతో వినియోగ దారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

- మద్యం వ్యవసాయ మార్కెట్‌లో మాఫియా
- వినియోగ దారులను బురిడి గొట్టిస్తున్న దళారులు
- అధికారులు వ్యాపారులతో కుమ్మక్కు
- ఫిర్యాదు చేసినా పట్టని వైనం



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి
ఉమ్మడి జిల్లాలో మద్యం వ్యాపారులు చేయని అక్రమాలు అంటూ లేవు. ముఖ్యంగా ఎజెన్సీ వాసులమని, తప్పుడు ధృవీకరణ పత్రాలు పెట్టి టెండర్లలో దుఖానాలను దక్కించుకున్నట్లు ఆరోపణలున్నాయి. ఇక పేరు ఎస్సీలు, మహిళలైతే నడుపుతున్నది మాత్రం కొంతమంది సిండికేట్ సభ్యులు. ఈ వ్యవహారం జిల్లా మొత్తం ఉంది. ఇక దుకాణాలు సైతం సిండికేట్‌గా మారాయి. ముఖ్యంగా సిండికేట్‌గా మారిన దుఖానాలలో కేవలం బెల్ట్ షాపులకే మందును విక్రయిస్తున్నారు.ఇక్కడ ఎవరైనా వ్యక్తులు మందు కొంటే క్వార్టర్‌కు రూ. 5లు, 500ల ఎమ్మెల్‌కు 10 రూపా యలు ఫుల్ బాటిల్‌కు రూ. 20లు అదనంగా వసూలు చేస్తున్నారు.సిండికేట్‌గా నడుస్తున్న దుఖానాలు



వంగూరు, వెల్దండ మండల కేంద్రాలలో ఉన్నాయని తెలుస్తోంది.ఒక వైపు బెల్టు షాపులను పెట్టరాదని తెలంగాణ ప్రభుత్వం హెచ్చరిస్తుంటే... మరోవైపు ఈ దందా మూడు పూవులు ఆరుకాయలు అన్నట్లుగా ప్రతి ఊర్లో గల్లికి రెండుకు పైగానే బెల్టు షాపులు నడుస్తున్నాయని పలువురు తెలిపారు. ఈ విషయంపై అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని మహిళా సంఘాలు ఆరోపణలు చేస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో 264 వైన్‌షాపులున్నాయి. 48 బార్ షాపులు నడుస్తున్నాయి. ఒక నెలలో లిక్కర్ రెండు లక్షల 88 వేల కటన్లు, బీర్లు మూడు లక్షల 49 వేల కటన్లు మొత్తం కలిపి నెలలో 153 కోట్ల 30 లక్షల మద్యాన్ని ప్రజలు తాగుతున్నారు. ఇంత పెద్దమొత్తంలో జరిగే వ్యాపారంలో సిండికేట్ వల్ల ప్రజల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నా... అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. మూడేళ్ల కాలంలో సారా, గంజాయి, మద్యం అక్రమ నిల్వ వంటి కేసులు నామమాత్రంగానే నమోదు అయ్యాయి. నాగర్ కర్నూల్ జిల్లాల 2021 సంవత్సరంలో 798 కేసులు 2022లో 941 కేసులు, 2023లో 1104 కేసులు వచ్చాయి. అదేవిధంగా వనపర్తి జిల్లాలో 2021లో 546 కేసులు, 2022లో 461 కేసులు, 2023లా 789 కేసులు నమోదు అయ్యాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో 2021లో 445 కేసులు, 2022లో 424 కేసులు, 2023లో 780 కేసులు నమోదయ్యాయి. నారాయణపేట జిలా 2021లో 310 కేసులు, 2022లో 315 కేసులు, 2023లో 769 లో 769 కేసులు నమోదు అయ్యాయి. ఇక గద్వాల జిల్లాలో 2021లో 265 కేసులు, 2022లో 224 కేసులు, 2023లో 500 కేసులు నమోదయ్యాయి.

వ్యవసాయ మార్కెట్‌లోనూ...

వ్యవసాయ మార్కెట్‌లోనూ...సిండికేట్ వ్యాపారాలు నడుస్తు న్నాయి. సిండికేట్‌గా మారి ధరలను ప్రభావితం చేస్తున్నారనే విమర్శలున్నాయి.ముఖ్యంగా మార్కెట్‌కు వచ్చిన సరుకులో తక్కువ మొతాదులో ఉన్న రాసికి అధిక ధర ఇచ్చి ఎక్కువ క్వింటాళ్ల సరుకుకు తక్కువ రేటును నిర్ణయిస్తున్నారు.ఇంతో అధిక మొత్తంలో తెచ్చిన రైతులు నష్టపోతున్నారు.ఈవిషయంపై అధికారుల దృష్టికి తెచ్చినా...ఫలితం లేదని రైతులు ఆందోళనలు చేస్తున్నారు. మార్క్‌పేయిడ్ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేస్తేనే నష్టంరాదు. ఒరిజనల్ తక్‌పట్టీలు ఇవ్వడం లేదు. ఇసుక పొలంలో సాగు చేసిన పంటకే అధిక ధర ఇస్తూ...ఎర్ర భూమి నుంచి దిగుబడైనా సరు కునుకొనుగోలు చేయకుండా నిలిపేస్తున్నారు. ఇప్పటికైనా పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

కొనుగోళ్లలో దళారీ వ్యవస్థను లేకుండా చూడాలి.

నాగర్‌కర్నూల్‌లో మద్యంతో పాటు వ్యవసాయ మార్కెట్‌లోనూ.. దళారీ వ్యవస్థ ఉంది. వీరివల్లనే గిట్టుబాటు ధర రావడం లేదు. సిండికేట్ వ్యవస్థ రూపు మాపితేనే వినియోగ దారులకు నష్టం ఉండదు.మార్క్‌పేయిడ్ ద్వారా ప్రభుత్వమే వేరుశనగను కొనుగోలు చేయాలి.

శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి, నాగర్‌కర్నూల్

కేసీఆర్ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి



- బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మోసీన్ ఖాన్
- అంధుల పాఠశాలలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మోసీన్ ఖాన్ అన్నారు. స్థానిక మెట్టుగడ్డలోని అంధుల పాఠశాలలో శనివారం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోసీన్ ఖాన్ తదితరులు పిల్లలతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు. మోసీన్ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి కేసీఆర్ ఎంతో పాటుపడ్డారని అన్నారు. ముఖ్యంగా నిరుపేద మైనార్టీల కోసం ప్రత్యేక గురుకులాలు ఏర్పాటు చేసి విద్యాభివృద్ధి కోసం కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ కోఆప్షన్ సభ్యులు పొన్నకల్ మహమూద్, నాయకులు మోహన్ బాబు, హాఫిజ్ ఇద్రీస్, తఖీ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్ : ప్రాణాలు ప్రాణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రని సాధించిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎంపీపీ సుదర్శన్ అన్నారు. 70 సంవత్సరాలు జన్మదిన వేడుకలు శనివారం మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతున్నారు తెలిపారు.



తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జంగారెడ్డి,వెంకట్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,గంజి శేఖర్ సుకుమార్, యూత్అధ్యక్షులు పట్నం బంగారు,సోషల్ మీడియా అధ్యక్షులు మందభీమ్ రాజ్,లక్ష్మణ్ పవర్, నాయకులు ఆచారి,రాఘవేందర్, మల్లేష్ ముదిరాజ్, రవీందర్ ,రవీంద్ర, బిర్లా శేఖర్,బత్తుల రమేష్, వేంకటేష్,తిరుపతినాయక్,మల్లేష్,మహేష్,మంగళి నర్సింహా, సురేష్‌కుమార్, గోపాల్ ముదిరాజ్, వెంకటేష్ గౌడ్,రాములు, పరుశరాములు రామకృష్ణ, బిర్లామోహన్, ఆంజనేయులు, విజయానాయక్, బిర్లాఆంజనేయులు దశరథం,దానయ్య,మల్లేష్,జహిర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు ఎకరాలు.. 12 నెలలు... 14 లక్షలు రాబడి



- ఉద్యోగ అవకాశాలను వదిలి సాగులోకి
- ఆదర్శ రైతుగా నిలుస్తున్న లింగం
- ప్రభుత్వం సహకరిస్తే మరింత దిగుబడి సాధిస్తానంటున్న రైతు

ప్రభుత్వ ఉద్యోగం కోసం వెంపర్లాడే నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు ఓ రైతు. మొదట దేశ రక్షణ కోసం ఆర్మీ ఉద్యోగంలో సెలెక్ట్ అయి చిన్న ప్రమాదం జరిగి ఉద్యోగానికి దూరమయ్యారు. ఉద్యోగమే పరమావధి కాకుండా తనకున్న పరిమితమైన వ్యవసాయ భూమిలో కష్టపడి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఆరు ఎకరాలతో పాటు ఇతర ప్రవృత్తి ద్వారా 14 లక్షల ఆదాయాన్ని సంపాదిస్తున్న రైతు లింగం గురించి మీకోసం.



నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి
నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలం పెద్దూరు గ్రామంలో రైతు కోల లింగం తనకున్న తెలివితేటలతో తక్కువ వ్యవసాయ పొలంలో అధిక దిగుబడి ఎలా సాధించవచ్చో నిరూపించారు. తనకున్న ఆరుఎకరాల వ్యవసాయ పొలంలో 12 నెలల కాలంలో వివిధ రకాల పంటలు సాగు చేస్తున్నాడు. పత్తి మిర్చి ముల్లంగి కొత్తిమీర పుదీనా టమాట తదితర పంటలను సాగు చేస్తున్నారు. ఆన్లైన్ వ్యాపారంతో పాటు ఏడాది కాలంలో 14 లక్షలు దిగుబడి వచ్చింది. పెట్టుబడి పోగా ఏడాది కాలంలో 12 లక్షలకు పైగా ఆదాయం పొందారు. నెలలో లక్ష కు పైగా పొందాడు. నాలుగున్నర ఎకరాలలో పత్తిని సాగు చేశాడు. 90 కింటల్లో దిగుబడి ద్వారా 6,31, 800 ఎనిమిది వందల ఆలయం వచ్చింది. రెండోసారి రబీలో సాగు చేసిన మిర్చికి 3 లక్షల ఆదాయం వచ్చింది. జొన్నలు 50 కింటల ద్వారా 350000 సంపాదించారు. దీనికి తోడు ఆన్లైన్ వ్యాపారం ద్వారా ఏడాదికి మరో రెండు లక్షల పైగా సంపాదిస్తున్నట్లు ఆయన చెబుతున్నారు. ఆధునిక వ్యవసాయం ద్వారా మరింత దిగుబడి పెంచేందుకు ఇటీవల ఒక ట్రాక్టర్లు కూడా ఖరీదు చేశారు. ప్రభుత్వం సహకరిస్తే ఆధునిక వ్యవసాయం చేసి అధిక దిగుబడులు ఎలా సాధించాలో రైతులకు వివరిస్తానని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ఉద్యోగం కోసం ఎదురు చూడక..

రైతు లింగం డిగ్రీ పూర్తి చేశాడు. ఉపాధ్యాయ వృత్తి కోసం రాసే టెట్టు సైతం ఉత్తీర్ణుడయ్యాడు. ఆర్మీలో చేరి శిక్షణ కోసం పోతున్న సందర్భంలో చిన్న ప్రమాదంలో కాలుకు గాయమై ఉద్యోగంలోకి పోలేదు. అప్పటినుండి ఉద్యోగం కోసం ఎదురు చూడక ఒకవైపు వ్యవసాయం మరోవైపు ఇంటర్నేషనల్ టెక్నాలజీ ఆన్‌లైన్ వ్యాపారాన్ని మొదలు పెట్టాడు. ఈ సందర్భంగా నవతెలంగాణ అతని విచారిస్తే... వ్యవసాయంతో పాటు వ్యాపార పరంగా పనిచేస్తే ఉద్యోగం కంటే ఎక్కువగా సంపాదించవచ్చు అని చెప్తున్నారు. విజ్ఞానం కోసం చదివి తన తెలివి ద్వారా ఎంచుకున్న వృత్తిలో పట్టు సాధించాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మెల్యే మెగా రెడ్డికి ధన్యవాదములు

నవ తెలంగాణ - పెబ్బేరు



వనపర్తి నియోజకవర్గంలోని పెబ్బేరు మండల పరిధిలోని అయ్యావారి పల్లి, బున్యాధి పూర్,జనంపల్లి, కంచిరావుపల్లి, కొత్తసుగూర్,. పాతపల్లి,.రంగాపూర్, శాఖాపుర్‌తోమాలపల్లి గ్రామాలకు,గ్రామభివృద్ధిలో భాగం గా ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు అదనంగా 51 లక్షలు మంజూరు చేసిన వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,, కాంగ్రెస్ నాయకులు వెంకట్, రాములు, గంధం రాజశేఖర్, రాములు యాదవ్, వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్, రంజిత్ కుమార్, దయాకర్ రెడ్డి, చిట్టిబాబు,సర్వేష్,జగదీశ్ రెడ్డి యుగేందర్ రెడ్డి, సునీల్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఎస్సై కి సన్మానం

నవతెలంగాణ - వీపనగండ్ల



వీపనగండ్ల మండల నూతన ఎస్సైగా నందికర్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగ ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాద పూర్వ కంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి అభి నందనలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు దయ్యపు రవివర్మ, టి ఎమ్మార్పీఎస్ నాయకులు, మీసాల రాము, దయ్యపురాఘవేంద్ర, ప్రవీణ్, సులిగిరి నాగరాజు

రవీందర్‌కు ఘన సన్మానం



నవ తెలంగాణ - పెబ్బేరు

పెబ్బేరు మండలానికి.బదిలీపై వచ్చి నూతనంగా పదవి బాధ్యలు స్వీకరించిన ఎమ్‌పిడిఓ రవీందర్‌ని శనివారం వారి కార్యాలయానికి కాంగ్రెస్ శ్రేణులు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూల మాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమం లో కార్యాలయ సిబ్బంది ఎంపీఓ రోజా, విజయలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు వనపర్తి జిల్లా బీసీ సెల్ మాజీ అధ్యక్షులు గంధం రాజశేఖర్,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, శ్రీరంగాపూర్ మండల నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు వీరాస్వామి నాయుడు,నాయకులు నరసింహ నాయుడు,రాముడు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ సిబ్బందికి ఘన సత్కారాలు

- అభినందించిన జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మార్కెట్ కమిటీ సిబ్బంది పదవి కాలం పూర్తి అయిన సందర్భంగా శనివారం మార్కెట్ కార్యాలయంలో జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ అధ్వర్యంలో మండల ప్రజాప్రతినిధులు,నాయకులు పూలమాల, శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ మాట్లాడారు..మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,మాజీఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సహకారంతో మార్కెట్ కమిటీ ఏర్పడిందన్నారు.ఉమ్మడి జిల్లాలో ప్రఖ్యాత గాంచిన మదనాపురం మార్కెట్ యార్డు రైతులకు శ్రేయస్కరంగా నిలుస్తుందన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ జన్ను పద్మావతమ్మ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ,మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి, నియోజకవర్గ అధ్యక్షురాలు జయంతమ్మ, ఎంపీటీసీ కురుమన్న,మాజీ సర్పంచులు,నాయకులు,మాజీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ - పెబ్బేరు

పెబ్బేరు,పట్టణ కేంద్రంలో లిటిల్ స్కాలర్ గ్రామర్ స్కూల్ లో శనివారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు వివిధ పాత్రలో చక్కగా విధులు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గా టి తేజస్విని, జిల్లా విద్యాధికారిగా సానియా, మండల విద్యాధికారిగా ఎం, మనోహర్, ప్రిన్సిపాల్ గా లిఖిత్, పాఠశాల హెడ్మాస్టర్ గా అస్ఫియా చక్కగా విధులు నిర్వహించారు. సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రభావతి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, క్రమశిక్షణతో కూడిన విద్య జీవితాన్ని ముందుకు తీసుకుపోతుందని తెలిపారు.కార్యక్రమంలో హెడ్మాస్టర్ గిరీశ్వర్ రెడ్డి, వెంకటయ్య, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల ఉపాధ్యాయునిగా దేవా ఎంపిక

- అభినందించిన నాయకులు...



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని నర్సింగపురం గ్రామానికి చెందిన బడుగుల దేవా గురుకుల ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు.పేదరికంలో ఉండి ఉన్నత చదువులను చదివి లక్ష్యాన్ని చేరుకున్న దేవ జీవితంను ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీపీ జన్ను పద్మావతి అన్నారు.ఇటీవల వెలువడిన గురుకుల ఫలితాలలో పీజీటీవీ భాగంలో రాష్ట్రంలో 49వ ర్యాంక్ సాధించి గురుకుల ఉపాధ్యాయులుగా బడుగుల దేవ ఎంపికయ్యాడన్నారు.ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. 8వ తరగతి వరకే బడికి వెళ్లి పేదరికం వలన బడిని మధ్యలోనే వదిలేశాడన్నారు.చదువుపై ఉన్న ప్రేమతో ఓపెన్ టెన్త్ ,ఓపెన్ ఇంటర్, ఓపెన్ డిగ్రీ రాసి ఉత్తీర్ణులు అయ్యాడన్నారు. బీఈడీ, పీజీని ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తిచేసి శనివారం ఉపాధ్యాయునిగా ఎంపిక కావడం వెనుక అతని కఠోర శ్రమ ఎంతగానో ఉందని దేవాను అభినందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు కృష్ణయ్య యాదవ్,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బిట్లియాదగిరి, వెంకటనారాయణ ,శ్రావణ్ కుమార్ రెడ్డి,విజయేందర్ రెడ్డి ,జయంతి, బాలకృష్ణ, అంజి యాదవ్, కురుమూర్తి, శివశంకర్, బడుగుల కురుమూర్తి, కృష్ణ, రామచందర్, శ్రావణి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

ఎన్నికల పారదర్శకతకు ముందస్తు చర్యలు

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ - వనపర్తి



జిల్లాలో ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అవాశరమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్లో భాగంగా శనివారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇప్పటి వరకు తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించుట, ఓటరు అవగాహన, పోలింగ్ స్టేషన్ ల పేర్ల మార్పు వంటి అంశాల పై తీసుకున్న చర్యలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు.

తుది ఓటరు జాబిత వచ్చినప్పటికీని డబుల్ ఓటర్, మరణించిన వారి పేర్లు తొలగించటం వంటి వాటిపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. పొలిటికల్ పార్టీల ప్రతినిధుల దృష్టిలో ఇంకా ఏమైనా అంశాలు లేదా ఫిర్యాదులు ఉంటే చెప్పాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు వంటి అంశాల్లో ఎలాంటి సందేహాలు,ఫిర్యాదులు లేవని రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

ఓటరు జాబితా మున్సిపాలిటీ, మండలాల వారీగా వేరు చేసి ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు. ఇందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ బదులిచ్చారు. రిపెరులో ఉన్న ఈవీఎంల ను ఈసిఐ.యల్ కు తరలింపు ఉదయం కలెక్టరేట్ శిక్షణ ఇవియం గోదాం నుండి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిపేరులో ఉన్న 28 బ్యాలెట్ యూనిట్లు, 1 కంట్రోల్ యూనిట్, 12 వివి ప్యాట్ లను ప్రత్యేక వాహనంలో పోలీస్ భద్రత మధ్య హైదరాబాద్ లోని ఈసిఐఎల్ కంపెనీకి పంపించారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆర్ డి ఓ పద్మావతి రాజకీయ పార్టీల ప్రతినిధులు బీఆర్ఎస్. నుంచి సయ్యద్ జమీల్, ఎంఐఎం నుంచి రహీమ్,టీడీపీ నుంచి కే. శంకర్, బీజేపీ నుంచి డి. ప్రవీణ్, కాంగ్రెస్ నుంచి వేణచారి, బీఎస్పీ నుంచి వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం అన్ని సరిగ్గా ఉంటేనే లే-అవుట్లు ఆమోదం

- ప్రజలు డీటీసీపీ ఆమోదిత లేఅవుట్ ప్లాట్లనే కొనాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్



నవతెలంగాణ - వనపర్తి

ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 105 అనుసరించి అన్ని నిబంధనలు పాటిస్తేనే లే అవుట్ లు ఆమోదం పొందుతాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి లే-అవుట్ కమిటీ సమావేశం జరిగింది. డీటీసీపీ ద్వారా మొత్తం 11 దరఖాస్తులు రాగా వాటిని కమిటీ ద్వారా క్షుణ్ణంగా పరిశీలించటం జరిగింది. 11 లో కేవలం రెండు మాత్రమే అన్ని నిబంధనలకు లోబడి ఉన్నందున ఆమోదించి మిగిలిన (9) లే అవుట్లు నిబంధనల అనుశారం లేవని కమిటీ ద్వారా తిరస్కరణకు గురి అయ్యాయి.రోడ్లు, భవనాల శాఖ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, విద్యుత్తు, రెవెన్యూ అధికారులతో కూడిన కమిటీలో నిబంధనల ప్రకారం ఎలాంటి సౌకర్యాలు లేఅవుట్లో ఉన్నాయో పరిశీలించారు. నిబంధనల ప్రకారం అంతర రోడ్లు, గ్రీనరి, మొక్కలు, ఎవెన్యు ప్లాంటేషన్, ఓవర్ హెడ్ ట్యాంకులు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, డ్రైన్ , సెప్టిక్ ట్యాంక్,మాస్టర్ ప్లాన్, అప్రోచ్ రోడ్డు తదితర మొత్తం 18 రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నయో లేవో పరిశీలించి రెండింటికీ మాత్రమే కమిటీ ఆమోదం పొందినవి.ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ ప్రజలు డీటీసీపీ ద్వారా ఆమోదం పొందిన లే అవుట్లలోనే ప్లాట్లు కొనాలని, అక్రమ లే అవుట్ లు కచ్చా లే అవుట్ లలో ప్లాట్లు కొని సమస్యలు కొనితెచ్చుకోవద్దని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, ఈ ఈ పంచాయతీ రాజ్ మల్లయ్య, ఇరిగేషన్ శాఖ నుండి మధుసూధన్, విద్యుత్ శాఖ నుండి నరేంద్ర కుమార్, రోడ్లు భవనాలు శాఖ నుంచి దేశ్యా, మున్సిపల్ కమిషనర్ విజయ్ భాస్కర్, తహశీల్దార్లు యాదగిరి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరణ



నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ గా యం. నగేష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. మొహమ్మద్ అసదుల్ల స్థానంలో వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ గా యం. నగేష్ బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



పెబ్బేరులో..



మదనాపురంలో..

నవ తెలంగాణ - పెబ్బేరు

మాజీ ముఖ్యమంత్రి టిఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను పెబ్బేరు మండల కేంద్రంలో టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక సుభాష్ చంద్రబోస్ విగ్రహం నందు కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు బ్రెడ్, పండ్లు రోగులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల పార్టీ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి, వనం రాములు, మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి, వైస్ చైర్మన్ కరస్వామి, కౌన్సిలర్లు, సింగిల్ విండో అధ్యక్షులు గౌని కోదండరాం రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో..

ఆత్మకూరు ;ఆత్మకూరు పట్టణములో శనివారం రోడ్లు భవనాల శాఖ అత్యధిక గృహం దగ్గర ఆత్మకూర్ మండల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు గారి 70వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ అధ్యక్షులు రవికుమార్ యాదవ్, ఆత్మకూరు మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు ,టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జానకి రాములు, పిఎసిఎస్ అధ్యక్షులు గాడి కృష్ణమూర్తి ,మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్ ,టిఆర్ఎస్ నాయకులు గడ్డమీద శ్రీనివాసులు ,మాసన్న, విరేశలింగం, రామకృష్ణ, అంజనేయులు ,తుకారం నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం;తెలంగాణ రాష్ట్రంలో రైతుల కష్టాలను తీర్చిన సంక్షేమ సారథి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎంపిపి జన్ను పద్మావతమ్మవెంకట్ నారాయణ అన్నారు.మదనాపురం మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో శనివారం నాడు కేసీఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.నీటి కష్టాలు లేకుండా ఫ్లోరైడ్ బాధలను తీర్చిన కేసీఆర్ వైద్య రంగంలో పెను మార్పులు చేసి ప్రజా సంక్షేమానికి బాటలు వేశారన్నారు.అనేక పథకాలు చేపట్టి అమలు పరిచారన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకు అలుపెరగని పోరాటం చేసి సాధించారన్నారు.కార్యక్రమంలో జెడ్పిటిసి కృష్ణయ్య యాదవ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, ఎంపిటిసి కురుమన్న, యూత్ మండల అధ్యక్షులు రాజ్ కుమార్,మాజీ సర్పంచులు శివశంకర్,కురుమూర్తి,జగన్,శ్రావణి,మాజీ డైరెక్టర్లు,నాయకులు,యువకులు పాల్గొన్నారు.

ఉమేష్ నాత్ మహారాజ్ రాజ్యసభకు ఎంపిక పట్ల హర్షం



నవతెలంగాణ - వనపర్తి

మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఉజ్జయిని జిల్లా సాధువు పూజ్య బాలయోగి ఉమేష్ నాథ్ జీ మహారాజ్ పీఠాధిస్వర శ్రీ క్షేత్రం వాల్మీకి, మా వాల్మీకి స్వామీజీకి మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎంపిక కావడం పట్ల మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా వాల్మీకి కన్వీనర్ మండ్ల దేవన్ననాయుడు శనివారం హర్షం వ్యక్తం చేశారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ భవనంలో విలేకరులతో మాట్లాడుతూ భారతదేశంలో ఈరోజు మొత్తం వాల్మీకులు ఆనందించే రోజు అని, వాల్మీకి జాతికి ఒకే ఒక్కరు ఉజ్జయిని పీఠాధిపతి కి రాజ్యసభకు పంపించడానికి నిర్ణయం తీసుకున్నందుకు భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ కి, జెపి నడ్డ కు, అమిత్ షాకు, వాల్మీకి సమాజం మొత్తం ధన్యవాదాలు తెలుపుతుందని దేవన్న నాయుడు అన్నారు. భారతదేశంలో జంతువులను వేటను ప్రధాన వృత్తిగా కలిగి ఉన్న ఆటవీకుల్లో బోయ జాతి ఒకటని, వాల్మీకి బోయల ప్రాచీన అడవి తెగలు వారు బతుకుదెరువు కొరకు గతంలో బ్రిటిష్ ప్రభుత్వంలో బోయలపై(సిటి యాక్టివ్ క్రైమ్) తెగగా ముద్రించి సమాజం నుంచి దూరం చేసినారు అని, తిరిగి బోయాల ను ఎస్టీలుగా పునర్దించాలని ఆయన డిమాండ్ చేశారు. బోయల ఎస్టీ రిజర్వేషన్ బిల్లు గత బీఆర్ఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మా వర్గాన్ని కూడా ఎస్టీలో జాబితాలో చేరుస్తామని అసెంబ్లీలో బోయలను మోసపూరిత తీర్మానం చేశారని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వాన్ని కూడా పంపించారని ఇప్పుడు ఉన్న రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి వాల్మీకి బోయలను పార్లమెంటులో చర్చించి బిల్లు ఆమోదించే విధంగా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బుసిరెడ్డి స్వామి, వాల్మీకి పట్టణ నాయకులు నల్లపోతుల రవి నాయుడు, ఎద్దుల రవి నాయుడు, వంశీ నాయుడు ,వాల్మీకి నాయకులు పాల్గొన్నారు.

అసెంబ్లీ సాక్షిగా అన్నీ అబద్ధాలే

- ఫిర్యాదుల కంటే అభివృద్ధి చేస్తే బాగుంటుంది
- అభివృద్ధికి ఆరాటపడే వాళ్ళు అరవరూ
- మాట్లాడిన జెడ్పిటిసి కృష్ణయ్య యాదవ్
- ఎంపీపీ జన్ను పద్మావతమ్మ...



నవతెలంగాణ - మదనాపురం

దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధు సూదన్ రెడ్డి బీఆర్ఎస్ కార్యకర్తలపై పిర్యాదులు చేస్తూ కేసులు పెట్టించే ప్రేమ చాలా ఎక్కువైందని మండల జెడ్పిటిసి కృష్ణయ్య యాదవ్ ఆరోపించారు.మదనాపురం మండల కేంద్రంలో శనివారం ఎంపీపీ జన్ను పద్మావతమ్మ, నాయ కులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ప్రజల చేత ఎన్నుకోబడ్డ నాయ కులు అభివృద్ధికి ఆరాటం చెందింతే ఇక్కడి ఎమ్మెల్యే మాత్రం ఎదుటి వాళ్ళ మీద నిందలు మోపుకుంటు రోజులను గడపడం హాస్యాస్పదంగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత దేవరకద్ర నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి నిత్యం కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వరరెడ్డి చొర వతోనే అభివృద్ధి సాకారం అయ్యిందని వెల్లడించారు.ప్రొసీడింగ్స్ వచ్చాకే మాజీ మంత్రి హరీష్ రావు కొత్తకోటలో యాభై,దేవరకద్రలో వంద పడకల ఆసుపత్రుల కోసం శంకుస్థాపనలు చేశారని గుర్తు చేశారు. తరువాత టెండర్లు కూడా జరిగాయన్నారు. ఎన్నికల కోడ్ వచ్చాకే పనులకు బ్రేక్ పడిందన్నారు.అలాంటి వాటిని సాధ్యపరిచే విధంగా బాధ్యత గల శాసనసభ్యులుగా జిఎంఆర్ ఆరాటం చెందాలని,అలా కాకుండా విమర్శలే అదికానందం అన్నట్లు ప్రవర్తించడం సరికాదన్నారు. ఇప్పటికైనా ఆగిన పనులపై దృష్టి పెట్టి అభివృద్ధి చేయాలన్నారు.ప్రజలను మభ్య పెట్టేందుకు అసెంబ్లీలో ఆర్భాటాల మాటలు మాట్లాడి, ఇక్కడ నిందలు వేయడం ఘోర మన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జయంతమ్మ ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షులు కురుమన్న, మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, మాజీ సర్పంచులు విజయేందర్‌రెడ్డి,కురుమూర్తి, శివశంకర్, శ్రావణి,పట్టణ అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మనోజ్ కుమార్,మాజీ డైరెక్టర్లు సత్యం యాదవ్, దేశీ వెంకటేష్ యాదవ్, నాయకులు అనిమోని మాసన్న యాదవ్,శ్రీనివాసులు,రాజ్ కుమార్, అశోక్ కుమార్,యువకులు తదితరులు పాల్గొన్నారు.

రైతులపై లాఠీచార్జి దేశానికే అవమానం



నవతెలంగాణ-పెంట్లవెల్లి
ఢిల్లీలో రైతులపై లాఠీ చార్జీని వ్యతిరేకిస్తూ పెంట్లవెల్లి మండల సీపీఐ(ఎం) అధ్యక్షులు కురుమయ్య ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాఠీచార్జి చేయడం ఎంతో బాధాకరమని దేశానికి అన్నం పెట్టే రైతన్నలపై బీజేపీ ప్రభుత్వం విష ప్రయోగం చేయడం చాలా దుర్మార్గమని రైతులు గిట్టుబాటు ధర, రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయడం కోసం చేస్తున్నటువంటి ధర్నాను మోడీ ప్రభుత్వం భాష్పవాయువును ప్రయోగించి వారిపై లాఠీచార్జి చేయడం సరికాదన్నారు. తక్షణమే రైతులపై లాఠీచార్జి ఆపాలని రైతులకు కేంద్ర ప్రభుత్వం న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులపై లాఠీచార్జీని దేశమంతా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ విధంగా రైతులపై కేంద్ర ప్రభుత్వం పక్షపాతం చూపిస్తే దేశమంతటా ఆందోళనలు జరుగుతాయని ఆయన అన్నారు.

బంద్‌లో పాల్గొన్న రైతులు కార్మికులకు కృతజ్ఞతలు

తాడూరు : సమ్మెను గ్రామీణ బంద్‌లో పాల్గొని జయప్రదం చేసిన రైతులు కార్మికులకు కృతజ్ఞతలు డీహెచ్‌పీఎస్ కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలకు మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రైతుల గిట్టుబాటు ధర కోసం దళితుల మాన ప్రాణ రక్షణ కోసం అన్ని వర్గాల శ్రేయస్సు కోసం పెరుగుతున్న ధరలకు వ్యతిరేకంగా జరిగిన సమ్మెలో గ్రామీణ భారత్ బంద్‌లో పాల్గొని జయప్రదం చేసిన కోట్లాదిమంది శ్రమజీవులకు కర్షకులకు సామాజిక వర్గాలకు అన్ని రంగాల వర్గాల వారికి దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సమితి పక్షాన కృతజ్ఞతలు జిల్లా అధ్యక్షులు కొము భరత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

పాఠశాలకు మరుగుదొడ్లు మంజూరి



బల్మూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లు నిర్మించేందుకు రూ.20లక్షల నిధులు మంజూరి అయినట్లు కాంట్రాక్టర్ ఖదీర్ తెలిపారు. పాఠశాలలో 16 బాలికల కోసం 8 మరుగుదొడ్లు బాలుర కోసం నిర్మిస్తున్నట్లు ఎస్టిమేషన్ వేసి నిర్మించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటరెడ్డి మాట్లాడుతూ 15ఏండ్లుగా పాఠశాలలో మరుగుదొడ్లు లేక బాలబాలికలు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారని, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే మరుగుదొడ్లు నిర్మించేందుకు సంబంధిత అధికారులతో నిధులు వచ్చేలా చర్యలు చేపట్టారని తెలిపారు. ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లు నిర్మించేందుకు చర్యలు తీసుకోవడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం ఎన్ని సందర్భాలలో మరుగుదొడ్ల విషయం దృష్టికి తెచ్చిన పట్టించుకోలేదని చూద్దాం అంటూ కాలయాపన చేశారని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన పెద్దపల్లి విద్యార్థులు



తెలకపల్లి : మండల పరిధిలోని పెద్దపల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం జిల్లా కేంద్రంలో నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన సింగిల్ యూత్ ప్లాస్టిక్ ప్రత్యామ్నయం అనే అంశంపై డ్రామా పోటీలలో అత్యంత ప్రతిభ కనబరచి జిల్లా స్థాయిలో మొదటి బహుమతి గెలుచుకుని రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జిల్లాస్థాయిలో మొదటి స్థానాన్ని పొంది రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను, గైడ్ టీచర్ చాంద్‌పాషను జిల్లా విద్యాధికారి గోవిందరాజులు, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

డాక్టర్ కాన్సిరామ్ భారతరత్న ఇవ్వాలి

- తెలంగాణ దండోరా జిల్లా అధ్యక్షులు బొల్లె విష్ణు

పెద్దకొత్తపల్లి : అత్యున్నత పురస్కారం భారతరత్న అవార్డును డాక్టర్ కాన్సిరామ్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని తెలంగాణ దండోరా జిల్లా అధ్యక్షుడు బోల్లే విష్ణు కోరారు. డాక్టర్ కాన్సిరామ్ అతి సామాన్య దళిత కుటుంబంలో పుట్టి భారతదేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్‌లో ఒక అణగారిగిన దళిత మహిళను ముఖ్యమంత్రి పదవిని అందింపజేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ కాన్సిరామ్ అని, దళితుల అభ్యున్నతి కోసం దళితుల రాజ్యాధికారం కోసం అహర్నిశలు కృషి చేశారని, అంబేద్కర్ చనిపోయిన 40ఏండ్ల తర్వాత, వీపీ.సింగ్ హయాంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కి భారతరత్న ఇచ్చారని, అలాగే దళితుల అభ్యున్నతికి పాటుపడిన డాక్టర్ కాన్సిరామ్‌కు కేంద్ర ప్రభుత్వం వెంటనే భారతరత్న అవార్డును ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే బస్సులు రద్దు

- డిపో మేనేజర్ టి.దేవరాజ్

కందనూలు : మేడారం జాతర సందర్భంగా ఈనెల 18 నుంచి 26 వరకు వారం రోజులు నాగర్‌కర్నూల్ డిపో నుండి మేడారం జాతరకు బస్సులు నడుపుతున్నందున ఆయా గ్రామాలకు నడుపుతున్న స్కూల్ బస్సులు, వివిధ రూట్లలో తిరిగే బస్సులు తక్కువగా ఉంటాయి. విద్యార్థిని విద్యార్థులకు బడి బస్సులు ఉండవు. కావున ఈ విషయాన్ని ప్రయాణికులు, విద్యార్థిని విద్యార్థులు గమనించి సహకరించగలరని నాగర్‌కర్నూల్ డిపో మేనేజర్ టీ.దేవరాజ్ కోరారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



తెలకపల్లి : మండల పరిధిలోని కారువంగ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థి ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. అనంతరం జరిగిన అభినందన సభలో అత్యుత్తమంగా బోధించిన విద్యార్థి ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బహుమతులు అందజేసి అభినందించారు. విద్యార్థి డీఈవోగా టోనీ మోహన్, ఎంఈఓగా టి.అఖిల్ ప్రధానోపాధ్యాయులుగా జి.చంద్రవర్ధిమార్, మరో 30మంది ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కులగణన తీర్మానం పట్ల హర్షం



బల్మూరు : కులగణన తీర్మానాన్ని రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించడం పట్ల మండల కేంద్రం బల్మూరులో కాంగ్రెస్ ఆధ్వర్యంలో బీసీ సంఘాల నాయకులు శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బీసీల కుల గణన చేపట్టడంతో వెనుకబడిన బలహీన వర్గాల బలోపేతం కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట రెడ్డి, బీసీ సంఘం నాయకులు కాశన్న యాదవ్, మాజీ ఎంపీటీసీ ఖదీర్, యువ జన సంఘం నాయకులు శ్రీనివాసులు, చంద్రమౌళి, నాయకులు వెంకటయ్య, సుధాకర్ గౌడ్, వెంకటయ్య, శంకరయ్య, మాసయ్య, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పారిశుద్ధ కార్యక్రమాలు..

- నీటి హౌస్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలు



ఉప్పునుంతల : మండల పరిధిలోని వెల్టూరులో ప్రభుత్వ హై స్కూల్ ముందు గ్రామ రైతుల అవసరాలకు ఏర్పాటు చేసిన నీటిహౌస్ చెత్త చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలతో పాచి నిండి దర్శనమిస్తున్నాయి. ఇండ్ల పక్కనే నిల్వ ఉన్న నీటి సంపులో దోమలు ఆవాసాలుగా చేసుకుని రాత్రివేళలో ప్రజలు దోమ కాటుకు గురై మలేరియా, టైఫాయిడ్, డెంగి వ్యాధులకు గురయ్యే అవకాశముంది. ఇటీవల సర్పంచ్‌ల పదవి కాలం ముగిసింది. గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్లను నియమిస్తూ ఆదేశాలు జారీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పారిశుధ్య వారోత్సవాల సందర్భంగా మురికివాడలు, వీధి వాడలో పర్యటించి మర్లపడ్డ నీటి సంపులలో నీటిని తొలగించి పరిశుభ్రంగా శానిటేషన్ నిర్వహించాలన్న పంచాయితీ అధికారులు, పాలకుల ఆదేశాలు బేకతారు చేస్తు గ్రామపంచాయతీ కార్యదర్శుల పనితీరు, స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణ అంతంత మాత్రమే ఉన్నట్లు ఈ చిత్రంలోని నీటి హౌస్‌ను చూస్తేనే ఏ విధంగా విధులు నిర్వహిస్తున్నారనేది తెలుస్తోంది. కార్యదర్శుల, స్పెషల్ ఆఫీసర్ల తీరు రానున్న రోజులలో మెరుగు పడేనా అని ప్రశ్నార్థకంగా మారింది.

పాతుకపోయినా ఎంపీడీవో..

- సమయపాలన పాటించని ఎంపీడీఓ..?
- 9ఏళ్లుగా ఒకే దగ్గర విధులు
- అభివృద్ధికి నోచుకోని గ్రామాలు
- పేరుకపోతున్న సమస్యలు
- దృష్టి పెట్టని పంచాయతీ అధికారులు





ఖాళీ కుర్చీలతో దర్శనమిస్తున్న ఎంపీడీవో ఛాంబర్



నవతెలంగాణ-ఉప్పునుంతల
మండలంలో ఎంపీడీవో అధికారిగా విధులలో కొనసాగుతున్న అధికారి మండల పరిధిలో ఉన్న గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులకు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులతో స్వచ్ఛర సంబంధ పరిచయాలు ఏర్పడి గ్రామాలలో అభివృద్ధి పనులు, పారిశుద్ధ్యం లోపించి రోజు రోజుకి సమస్యలు పెరిగి గ్రామాలలో పనులు కుంటుపడి దర్శనమిస్తున్నాయి. మండల స్థాయి గెజిటెడ్ అధికారి మూడు సంవత్సరాలు ఒకే దగ్గర విధులలో కొనసాగితే బదిలీలపై ఇతర జిల్లాలకు ట్రాన్స్‌ఫర్లు చేస్తుంటారు. ఎంపీడీఓ సమయపాలన పాటించడం లేదని, ఉయదం 11గంటలైనా కార్యాలయానికి రావడం లేదని ప్రజలు వాపోతున్నారు. గతంలో వేరే జిల్లాకు బదిలీ అయినా రెండు నెలలకు మళ్లీ ఉప్పునుంతల మండలానికి పోస్టింగ్ ఇప్పించుకున్నట్లు మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. కానీ ఉప్పునుంతల మండలంలో 9ఏండ్ల నుండి ఒకే కార్యాలయంలో కొనసాగుతున్న ఈ అధికారి పట్ల మండలస్థాయి, ఇతర అధికారులు కూడా బదిలీ కాక పోవడంపై ఆశ్చర్యంగా చర్చించుకుంటున్నారు. గ్రామాలలో కాలనీలో మురుగునీరు, పారిశుద్ధ్యం, శానిటైజర్, ఏళ్లు గడిచిన గ్రామసభ నిర్వహించకపోవడం పట్ల ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తున్నట్లు ప్రజలు, ప్రజా సంఘాలు, యువత గ్రామాలలో నెలకొన్న సమస్యల పట్ల స్పందించని అధికారి తీరు పట్ల ప్రజలు చర్చించుకుంటూ అసహనంగా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మండలాలలో ఎంపీడీవోలు బదిలీ కాగా ఉప్పునుంతల ఎంపీడీవో బదిలీ కాకపోవడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ, కొందరు ఐదు నెలల్లో రిటైర్మెంట్ ఉన్నందుకే బదిలీ లేదేమో అన్నట్లుగా భావిస్తున్నారు. సంబంధిత శాఖ జిల్లా అధికారులు స్పందించి విధులను నిర్లక్ష్యం వహిస్తున్న అధికారుల, స్పెషల్ ఆఫీసర్‌ల తీరుపై పూర్తి పర్యవేక్షణ కొనసాగించి గ్రామలలో నెలకొంటున్న సమస్యల పట్ల ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా కార్యకలాపాలు రూపొందించి అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-పెంట్లవెల్లి
మండల కేంద్రంలో శనివారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పోతుల వెంకటేష్ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పోతుల వెంకటేశులు కేక్ కట్ చేసి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా తెలంగాణ ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలను ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టి తెలంగాణ అభివృద్ధికి తన వంతు సేవలందించారని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ ఉమా రాజేష్, జడ్పీటీసీ చిట్టెమ్మ సురేందర్ గౌడ్, జిల్లా కో-ఆప్షన్ మెంబర్ మతిన్, మండల కో-ఆప్షన్ నెంబర్ అబ్దుల్లా, విష్ణు గౌడ్, టౌన్ ప్రెసిడెంట్ సుమన్ గౌడ్, డిష్ శేఖర్, యాకోబు, నాగిరెడ్డి, మల్లేశం, గ్రామ ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జన్మదినం కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్య మైందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక సంక్షేమ పథకా లను అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కేసీఆర్ నిరాహార దీక్ష ఫలితంగానే పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని గుర్తు చేశా రు. అనంతరం స్థానిక ప్రభుత్వం ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, హాయ్ సెండ్ పీపీ శ్రీనివాస్, కాప్షన్ అబ్దుల్ రజాక్, నాయకులు వేణుగోపాల్ గౌడ్, గొర్ల వెంకటస్వామి, స్వామి, కొత్త వెంకటేష్, హుసేని, కాళ్ళ రాజు, దానం జగన్, రాజ్యాగరాజు గౌడ్, శేఖర్, బేక్కెరి శివ పాల్గొన్నారు.





బిజినేపల్లి : మండలంలో కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర రావు 70వ జన్మదిన వేడుకలను మండల బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లూర్దు నగర్ అనాథ శరణాలయంలో వృద్ధుల కు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు పులిందర్ రెడ్డి, నాయకులు తిరుప తి రెడ్డి, అనిల్ గౌడ్, నరసింహారెడ్డి, వంశీ నాయక్, శేఖర్ గౌడ్, కుమార్, గఫూర్, రవీందర్ రెడ్డి, జగదీష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రగతిపై ప్రత్యేక సమావేశం



నవతెలంగాణ-ఉప్పునుంతల
మండల కేంద్రంలో బాలుర ప్రాథమిక పాఠశాలలో శనివారం తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ప్రగతి గురించి చర్చించారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ప్రార్థనకే హాజరై స్వయంగా విద్యార్థులే ప్రార్థన చేయించడం చూసి వారిని అభినందించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో విద్యార్థుల ప్రగతి ప్రదర్శన చేశారు. ఉపాధ్యాయులు బాలమణి, శ్రీనివాసులు, వెంకటేష్, పద్మావతి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు బట్టి విధానంలో కాకుండా బోధనోపకరణాలను ఉపయోగించి అర్థవంతంగా తద్వార బోధన చేస్తున్నామని, ఇంకా పాఠశాలలో చేపడుతున్న స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ విద్య, వినూత్న కార్యక్రమాలను వివరించారు. పరీక్షలు దగ్గర వస్తున్న సందర్భంలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోని ఇంటి వద్ద వారు చదువుకోవడానికి అనుకూలమైన వాతావరణం ఏర్పాటు చేయాలని తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం తల్లిదండ్రులు మాట్లాడుతూ విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన విద్యను అందిస్తున్నందుకు ఉపాధ్యాయులను అభినందించారు. ముఖ్య అతిథితులుగా హాజరైన గ్రామ పెద్దలు పాత్కుల రామచంద్రయ్య పాఠశాలలో ఎక్కువ మార్కులు సాధించిన వారికి మొదటి, ద్వితీయ బహుమతులుగా రూ.4వేల నగదు బహుమతిని ఇస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పరమేష్, బాల్ నారాయణ, బలరాం, లక్ష్మయ్య, శ్రీను, శివశంకర్, మహేష్, నిరంజన్, మంజుల, సునీత, వసంత, రేణుక, రాము, చెన్నమ్మ, అనిత, అఖిల, మల్లమ్మ, యువకులు శ్రీధర్ పాల్గొన్నారు.

కేవీపీఎస్ డైరీ ఆవిష్కరణ

కొల్లాపూర్ : మహనీయుల స్ఫూర్తితో అసమానతలు తొలగిపోవాలని కొల్లాపూర్ ఎస్సై రుతికేష్ అన్నారు. శనివారం కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్సై రుతికేష్ చేతుల మీదుగా కేవీపీఎస్-2024 డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై రుతికేష్ మాట్లాడుతూ సమాజంలో వేలునుకున్న అసమానతలు కుల వివక్షకు వ్యతిరేకంగా తమ జీవితాంతం పోరాడిన మహనీయులు సామాజిక తత్వవేత్తలు మనందరికీ మార్గదర్శకులని, ఆ మహనీయుల స్ఫూర్తితో కేవీపీఎస్ ముందుకు సాగుతూ సామాజిక ఉద్యమాలు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు హనుమంతు మాట్లాడుతూ మహనీయుల స్ఫూర్తితో కేవీపీఎస్ నిర్వహిస్తున్న సామాజిక ఉద్యమాలు ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని, ప్రతిఘటన శక్తిని పెంపొందిస్తున్నామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ కోసం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం కోసం కేవీపీఎస్ పోరాటాలు నిర్వహించి అనేక చట్టాలను సాధించిందన్నారు. అదే విధంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ద్వారా రావాల్సిన నిధులు పక్క దారి పడుతున్నాయని దళిత గిరిజను లకు అందాల్సిన నిధులను దారి మళ్లించకుండా దళితుల అభ్యున్నతికే ఖర్చు చేయాలన్నారు. నేటికీ కొనసాగుతున్న కులవివక్ష అంటరానితనం సామాజిక అణిచివేతలకు వ్యతిరేకంగా కేవీపీఎస్ పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బంతిని రాజు, సంజీవ, పాల్గొన్నారు.



ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలు అంశంపై డ్రామా

కందనూలు : తెలంగాణ రాష్ట్ర జాతీయ హరిత దళం.. నాగర్‌కర్నూల్ జిల్లా విద్యా శాఖ సంయుక్తంగా నిర్వహించిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలు అనే అంశంపై డ్రామా, మోనో యాక్షన్ అనే పోటీలు స్థానిక లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజు మాట్లాడుతూ ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వల్ల ఎన్నో అనర్థాలు ఉన్నాయన్నారు. దానివల్ల భూమి, నీరు, గాలి కాలుష్యం అవుతుందని, ఈ కాలుష్యం ఎన్నో అనర్థాలకు దారితీస్తుందన్నారు. ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్‌ను నిషేదించాలన్నారు. ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయం కనుగొనాలన్నారు. డ్రామా పోటీల విజేతలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దపల్లి మండలం తెలకపల్లి విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెన్నచర్ల పెద్దకొత్తపల్లి మండలం విద్యార్థులు, కేజీబీవీ ఊరుకొండ విద్యార్థులు, మోనో యాక్షన్ పోటీల విజేతలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిమ్మాజీపేట విద్యార్థి రాజేష్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలకపల్లి విద్యార్థిని నందిని, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కొల్లాపూర్ విద్యార్థిని వసంత లక్ష్మి గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి చేతులమీదుగా నగదు పారితోషికం, మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్జీసీ స్టేట్ కో-ఆర్డినేటర్ రాజశేఖర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దపల్లి జీహెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, న్యాయ నిర్ణేతలు సురేష్ బాబు, మురళీధర్ రావుతో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



వంగూరు మండలాన్ని సస్యశ్యామలం చేస్తాం

- జడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి



నవతెలంగాణ-వంగూరు
మండలాన్ని సస్యశ్యామలం చేస్తామని జడ్పీటీసీ కేవీఎన్ రెడ్డి అన్నారు. శనివారం కేఎల్ఐ సంబంధిత ఈఈ, డీఈ, జేఈ, ఏఈ, సంబంధిత అధికారులను వెంటబెట్టుకొని కాలువను సందర్శించి ఆయకట్టు విస్తీర్ణం పెంచి నూతనంగా కాలువలను నిర్మించి రాబోయే పంట సీజన్ వరకు వంగూరు మండలంలోని పంట పొలాలకు, చెరువులను నీళ్లతో నింపి సస్యశ్యామలం చేసే విధంగా పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన నిధులను సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించి మంజూరు చేయిస్తామన్నారు. నిధులకు ఏ కొరత లేకుండా పనులను నాణ్యతతో చేసి కాలువలో అసంపూర్తిగా ఉన్న పనులను కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులు ఎవరు కూడా బెంగ పడాల్సిన అవసరం లేదన్నారు. రాబోయే రోజుల్లో వంగూరు మండలం సస్యశ్యామలం అవుతుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పండిత్ రావ్, ప్రచార చైర్మన్ పాండు రంగారెడ్డి, శంకర్ యాదవ్, వేమారెడ్డి, కృష్ణారెడ్డి, తిరుమలేష్, మధుకర్ రెడ్డి, సంతోష్, ముత్యాల్ రెడ్డి, జనార్దన్, హరీష్ రెడ్డి, అరవింద్ రెడ్డి, చంద్రశేఖర్, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

డీఎస్పీకి శుభాకాంక్షలు



నారాయణపేట టౌన్ : నారాయణపేట సబ్ డివిజనల్ పోలీస్ అధికారిగా బాధ్యతలు తీసుకున్న నల్లపు లింగయ్యను జిల్లా పోలీసు అధికారులు డీఎస్పీ కార్యాలయంలో శనివారం పూల మొక్కలు అందించి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నారాయణపేట పేట సర్కిల్ అధికారులు సీఐ భగవంత రెడ్డి, ఎస్సైలు వెంకటేశ్వర్లు, వసంత, కృష్ణ దేవ్, మరికల్ సర్కిల్ అధికారులు సీఐ రాజేందర్ రెడ్డి, ఎస్సైలు మురళి, రమేష్, కుర్మయ్య, మక్తల్ సర్కిల్ సీఐ చంద్రశేఖర్, భాగ్యలక్ష్మి రెడ్డి, నవీద్, మల్లేష్, గోకరి తదితరులు కలిసారు.

పదో తరగతి ఫలితాల్లో 100శాతం సాధించాలి : ఎంఈఓ



నవతెలంగాణ - గట్టు
మండల పరిధిలోని బోయిల గూడెం గ్రామంలోని ఎంపీహెచ్ డబ్ల్యూ పాఠశాలలో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సమావేశం ఏర్పాటు చేశా రు. ఈ సమావేశంలో ఎంఈఓ కొండా రెడ్డి మాట్లాడుతూ గతంలో కంటే ఈ సంవత్సరం 10వ తరగతి ఫలితాలు 100శాతం సాధించాలని ఆయన తెలియజేశారు. సబ్జెక్టు టీచర్లు ఎవరు కూడా సెలవులు పెట్టకూడదని ఆయన తెలియజేశారు. విద్యార్థులు ఇష్టంతో చదివి పదికి పది పాయింట్లు తీసుకురావాలని ఆయన తెలియజేశారు. ఆయనతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలి

- మున్సిపల్ అథారిటీ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ, కలెక్టర్



నవ తెలంగాణ- కోస్గి
స్వయం శక్తి సంఘాలుగా ఎదిగి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని మున్సిపల్ అథారిటీ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ అన్నారు. శనివారం కోస్గి మున్సిపల్ సమావేశ మందిరంలో మహిళా సంఘాల పనితీరుపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ మయాంకు మిత్తల్, ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డితో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ గ్రూప్‌లో ఎంతమంది లోన్ తీసుకున్నారని, వడ్డీ లేని రుణాలు వచ్చాయా అని మహిళ సంఘ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఉచిత బస్సు ప్రయాణంలో ఎంతమంది వినియోగించుకుంటున్నారని అడిగారు. రుణాలను రెగ్యులర్‌గా చెల్లించి తిరిగి పొందాలన్నారు. రెగ్యులర్‌గా లోన్లు తీసుకుని ఉపాధితో పాటు ఆర్థికంగా లబ్ధి పొందాలన్నారు. పలువురు ఆర్పీలు మాట్లాడుతూ ఇంతకుముందు ఇతర రాష్ట్రాలకు వెళ్లి శిక్షణ ఇచ్చే వారన్నారు. ఈ అవకాశాన్ని మళ్ళీ కల్పించాలని కోరారు. అనంతరం పవర్ ప్రెసెంటేషన్ ద్వారా వివిధ కార్యక్రమల వివరాలను తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అధికారులు తహసీల్దార్ బక్క శ్రీనివాసులు మున్సిపల్ కమీషనర్ శశిధర్, ఈఈ పబ్లిక్ హెల్త్ టీపీఓ మహిళా సంఘ సభ్యులు తదితరులు ఉన్నారు.

ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి..
కోస్గి మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. శనివారం కోస్గి మున్సిపాలిటీ పై కోసిగి మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలో వార్డులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, అన్ని రకాల పన్నులు టార్గెట్ ప్రకారం వసూలు చేయాలన్నారు. మున్సిపల్ అభివృద్ధికి అవసరమైన నివేదికలను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ సిబ్బంది సకాలంలో స్పందిస్తూ ప్రజలకు సేవ చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మయాంకుమిత్తల్, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్ పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ - ఊట్కూర్
మండల పరిధిలోని పెద్దజట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. కలెక్టర్‌గా నందిని, అదనపు కలెక్టర్‌గా సుల్తానా, డీఈవోగా రాకేష్, ఎంఈఓగా బషీర్, హెచ్ఎంగా బి.నందిని, ప్రధానోపాధ్యాయులుగా ధనంజయ, ఉపాధ్యాయుల ధనంజయ, నరసింహ రెడ్డి, వెంకటేష్, రవి, మునీర్, రమేష్, తదితరులు వ్యవహరించారు.

బీసీ బాలికల వసతి గృహంలో వీడ్కోలు సమావేశం



నవతెలంగాణ-నారాయణపేట టౌన్
జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ బాలికల వసతి గృహంలో శనివారం 10వ తరగతి విద్యార్థినీల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి కృష్ణమాచారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్నందున కాలాన్ని వృధా చేయకుండా ఆరోగ్యంగా ఉంటూ మంచిగా చదువుకొని అత్యధిక మార్కులు సాధించి అమ్మ నాన్నలకు హాస్టల్ వార్డెన్‌కు జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించడానికి మెళుకువలు వివరించారు. విద్యార్థినులు సంస్కృతిక కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ రేణుక, మసూద్, మంజుల, సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్షల సమయం విద్యార్థులను గమనిస్తూ ఉండండి



నవ తెలంగాణ - ఊట్కూర్
పరీక్షల సమయం విద్యార్థులను గమనిస్తూ ఉండాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి అన్నారు. 3వ శనివారం సందర్భంగా మండల పరిధిలోని నిడుగుర్తి ఎంపీ యూపీఎస్ పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. విద్యార్థులచే వివిధ అంశాలు ప్రదర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే నెలలో పరీక్షలు ప్రారంభం అవుతాయి. కావున విద్యార్థులు గైర్హాజరు కాకుండా సక్రమంగా వచ్చేలా చూడాలన్నారు. అలాగే ఇంటి దగ్గర వేరే పనులు చెప్పకుండా చదువుకునేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని ఎదైన సమస్యలు ఉంటే ఉపాధ్యాయులకు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పద్మ, సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాకత్, శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

బిజ్వార్ గ్రామంలో...



మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పేరెంట్స్ టీచర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ప్రతి తరగతి నుండి విద్యార్థు లు వచ్చి తెలుగు ఆంగ్లం గణితం భాషలలో తమ ప్రతిభను తల్లిదండ్రుల ముందు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు బన్నేష్ మాట్లాడుతూ ప్రతిరోజు విద్యార్థులు ఇంటిదగ్గర చదవాలని విద్యార్థులకు చదివించే బాధ్యత తల్లిదండ్రు లపై ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బన్నేష్, ఉపాధ్యాయులు సత్యపాల్, నరేష్, శేఖర్, కిరణ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల
ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఈనెల 28 నుండి మార్చి 19 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అధికారులకు కోరారు. శనివారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలో 14 పరీక్ష కేంద్రాలలో మొదటి సంవత్సరం 3,990 మంది, రెండవ సంవత్సరం 4,575 మంది విద్యార్థి నీ, విద్యార్థులు మొత్తం 8,567 మంది పరీక్షలకు హాజరవు తున్నట్లు వెల్లడించారు. పరీక్షలు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపా రు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష సమయానికి విద్యార్థినీ, విద్యార్థులు 8:30 గం.లకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, ఒక నిమిషం ఆలస్యం అయిన పరీక్ష కేంద్రానికి అనుమతి ఉండదని తెలిపారు. గ్రామాల నుండి విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి వీలుగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సుల ను 7గంటలకు అందుబాటులో ఉండాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రా నికి సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించా రు.పరీక్ష సమయంలో విద్యార్థులు మాల్ ప్రాక్టీస్ చేసినచో చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పట్టుబడే విద్యార్థుల కు రానున్న పరీక్షలో అనర్హులవుతారని తెలిపారు. విద్యార్థు లకు పరీక్ష కేంద్రాల వద్ద హాల్ టిక్కెట్‌లలో ఏదైనా సమస్య ఉంటే విద్యార్థులకు సహకరించేం దుకు హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా సమయంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరంగా విద్యుత్ ను సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగు నీరు, మరుగు దొడ్లు ఏర్పాటు చేయాలని, వైద్య అధికారులు సిబ్బందిని నియమించి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఏర్పాటు చేసి అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, హెల్త్ కిట్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు.

గత అనుభ వాలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి పొరపాట్లకు తావివ్వ కుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకో వాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చంద్రకళ , జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, ఇన్చార్జ్ డీఈఓ ఇందిర, ఆర్టీసీ డీఎం మంజుల, డిప్యూటి డీఎంహెచ్ఓ సిద్దప్ప, పోలీసు శాఖ , విద్యుత్ శాఖ అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల
జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి, మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి మాట్లాడుతూ..
స్వరాష్ట్రాన్ని సాధించిన కారణజన్ముడు, సాధించిన రాష్ట్రాన్ని 10ఏండ్లలోనే దేశానికి ఆదర్శంగా నిలిపిన దార్శనికుడు, బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. 60ఏళ్ల తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన ఉద్యమ నేత.. బంగారు తెలంగాణ కోసం అనుక్ష ణం పాటుపడ్డ అవిశ్రాంత శ్రామికుడు.. తెలంగాణ ఖ్యాతిని శిఖరాన నిలిపిన ధీరుడు.. జన నాయకుడు.. రైతన్న రాజ్య స్థాపకుడు..ఉద్యమ కాలమైనా, పరిపాలనా ప్రస్థానమైనా నిత్యం తెలంగాణనే శ్వాసించిన నాయకుడు.రాష్ట్ర ప్రయోజ నాల కోసం ఢిల్లీ గద్దెనే ఎదిరించి.. ఆత్మగౌరవ పతాక ఎగరేసిన నాయకుడు. హక్కులు, వాటాలకు అన్యాయం జరిగితే పోరుగళమై గర్జిస్తూ ఉండమని నేర్పిన ఘనుడు కొందరి జీవితాలు, కొన్ని పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తిని నింపుతూనే ఉంటాయి. కార్యక్రమంలో గద్వాల ఎంపీపీ ప్రతాప్ గౌడ్, జడ్పీటీసీ రాజశేఖర్, పీఏసీఎస్ చైర్మన్ సుభాన్, వైస్ చైర్మన్ బాబర్, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, కో ఆప్షన్ మెంబర్ ముబీన్, మాజీ గ్రంధాలయ చైర్మన్ జంబూ రమన్ గౌడ, బీఆర్ఎస్ నాయకులు రమేష్ నాయుడు, గడ్డం కృష్ణరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, నసీర్, పట్టణ అధ్యక్షులు గోవిందు, కౌన్సిలర్లు మురళి, నాగిరెడ్డి, శ్రీనివాసు లు, నరహరి శ్రీనివాసులు, మహేష్, శ్రీమన్నారాయణ, నాగరాజు, సర్పంచులు కోటేష్, రంజిత్, బంగి సుదర్శన్, రామయ్య, కుర్మన్న, ప్రభాకర్ గౌడ్, రఘువర్ధన్ రెడ్డి, చిన్నరాముడు, హనుమంత్ రెడ్డి, మన్యం, భగీరథ వంశీ, గోపాల్, వేణు, రంగస్వామి, పూడూర్ చెన్నయ్య, నరేందర్ రెడ్డి, ధర్మానాయుడు, అన్వార్, గాంధీ, గోనెగండ్ల జగదీశ్, ప్రవీర్, ముబీన్ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





క్రిష్ణా : మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, శనివారం కృష్ణ మండలం కేంద్రంలోని క్షిరాలింగేశ్వర దేవాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లను పంచుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు విజయప్ప గౌడ, శివరాజ్ పాటిల్, కార్యదర్శి మోనేష్, కోఆప్షన్ మెంబర్ అబ్దుల్ ఖాదర్, మాజీ సర్పంచ్ మహాదేవ్, సురేష్, శంకర్, అక్తర్ పాషా, అశోక్, పాల్గొన్నారు.

గట్టు : మండలం రాయపురం గ్రామంలో వాల్మీకి గుడి దగ్గర కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ్ కుమార్ కేక్ కట్ చేసి జీవించు వందేళ్లు.. వర్ధిల్లు వెయ్యేళ్లు కేసీఆర్ అంటూ నినాదం చేసి సంతోషాన్ని వ్యక్తం చేశారు.అనంతరం ఎంపీ యూపీఎస్ పాఠశాలలో కేసీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని విద్యార్థులకు పలకలు, ఎగ్జామినేషన్ కిట్లు అందించారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడిగా, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి అయిన కెసిఆర్ జన్మదిన వేడుకలను పాఠశాల విద్యార్థుల మధ్యన జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఎంపీపీ అన్నారు. 9ఏళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని కొనిఆడారు. జన్మదిన వేడుకలు పురస్కరించుకొని పాఠశాలలోని ఒకటి నుంచి 5వ తరగతి విద్యార్థులకు పలకలు, ఆరు, ఏడు తరగతి విద్యార్థులకు ఎగ్జామినేషన్ కిట్లు అందించి కెసిఆర్ పట్ల తనకున్న అభిమానాన్ని చాటారు.ఎంపీపీ మాట్లాడుతూ.. కేసీఆర్‌కి విద్యపట్ల ఎంతో ఆసక్తి ఉందన్నారు. ఆయనకున్న ప్రేమతో కేజీ టు పీజీ ఉచిత విద్యలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి ఒక గురుకుల పాఠశాల ఉండేలా ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి కృషి చేసిన నేతగా కొనియాడారు. మన ఊరు -మన బడి కార్యక్రమం ద్వారా మన పాఠశాలలను ప్రైవేటు పాఠశాలకు దీటుగా అత్యాధునిక వసతులు కల్పించారన్నారు. దేశంలోని 29 రాష్ట్రాల్లో తెలంగాణను అగ్రస్థానంలో నిలిపారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ్ కుమార్‌తో పాటు మాజీ సర్పంచ్ ప్రవీణ్, ఎంపీటీసీ రంగస్వామి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు రాముడు ,అంగడి బసవరాజ్, ఉపసర్పంచ్ జనార్దన్, మాజీ ఎంపిటిసి జి మహాదేవ్, పాగుటప్ప, కావలి సిద్ధా, పెద్ద వెంకటేష్, గౌళ విరేష్ వెంకటేష్, మారెన్న జమ్మన్న, పాఠశాల హెడ్మాస్టర్ అశ్విని, గ్రామస్తులు పాల్గొన్నారు

ధరూర్ : తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి మన ప్రియతమ నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా కేటి.దొడ్డి మండల కేంద్రంలో పార్టీ కార్యాలయ వేదిక నందు కేటి.దొడ్డి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆర్.ఉరుకుందు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవున్ని ప్రార్థించారు. ప్రపంచంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చి దిద్దిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత కేసీఆర్ అలాంటి నాయకుడు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. కార్యక్రమంలో కేటి.దొడ్డి మండల మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నల్ల హనుమంతు, ఎంపీటీసీ భీమయ్య, ఉమిత్యాల తాండ సర్పంచ్ శక్రు నాయక్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు శేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు గంగన్ పల్లి చక్రధర్, కొండాపురం రాజేష్, యుగంధర్ గౌడ్, టీచర్ గోవిందు, కొండయ్య, నారాయణ, డి.బుడ్డ రాములు, వీరన్న, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధరూర్ మండలం కేంద్రంలోనీ మండల పార్టీ కార్యాలయంలో ధరూర్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు డిఆర్.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించి నాయకులు కేక్ తినిపించుకునీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి సుదర్శన్ రెడ్డి, జాంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ నర్సింహులు వెంకటేష్ నాయుడు, అబ్రహం, విజయ్ సింహ రెడ్డి, గోపి, దర్శెల్లి, మండల యూత్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శి సంజీవ్,ఉపాధ్యక్షుడు జాంపల్లి భరత్, రాములు, ధౌలన్న నాయకులు, యువ నాయకులు పాల్గొన్నారు



బీసీలకు ఎంపీ సీటు (టికెట్) ఇవ్వాలి

- బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం.శ్రీనివాస్ సాగర్



నవ తెలంగాణ-నారాయణపేట టౌన్
మహబూబ్ నగర్ పార్లమెంట్ సీటు (టికెట్) బీసీలకు కేటాయించాలని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం.శ్రీనివాస్ సాగర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో శనివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతు రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో బీసీ లకు ఎవరైతే పార్టీ టికెట్ ఇస్తుందో ఆ పార్టీకి బీసీ సమాజ్ మద్దతు తెలుపుతుందని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం. శ్రీనివాస్ సాగర్ అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అత్యధిక ఎంపీ సీట్లు బీసీలకు కేటాయించాలని అలాగే మహబూబ్నగర్ పార్లమెంటరీ పరిధిలో అత్యధికంగా బీసీలు 60 నుంచి 65 శాతం ఉన్నందున బీసీకి ఎంపీ సీటు కేటాయిస్తే గెలిపించుకునే బాధ్యత బీసీ సమాజ్ తీసుకుంటుంది అన్నారు.బీసీలు రాజకీయంగా ఎదగడం ఇష్టం లేదా ఇంకా ఎన్ని ఏళ్ళు అధికార దాహం అగ్రకులాలకు కావాలనే వారిని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలు ఐక్యమత్యంగా ఉండి ఓడించాలని అన్నారు. మహబూబ్ నగర్ పార్లమెంటు పరిధిలోని రెండు జిల్లాలలో రెండు స్థానాలు బీసీలకు కేటాయించాలని కోరారు. బీసీలను ఏకతాటిపైకి తీసుకువచ్చేందుకు బీసీ సమాజ్ చేస్తున్న కృషి చేస్తుందని అన్నారు. రాజకీయ పార్టీలు అన్ని బీసీలను అభ్యర్థులుగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీలు అగ్రవర్ణాలకే అగ్ర తాంబూలం ఇస్తున్నాటువంటి పరిస్థితిలో ఈసారి గనుక మళ్లీ పునరావృతమైతే బీసీ సమాజం నుంచి తీవ్ర వ్యతిరేకతను కూడ గట్టుకోవాల్సిందన్నారు.. బీసీ లు అందరూ రాజకీయంగా ముందుకు వెళ్లేందుకు ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని కోరారు. ఇప్పుడు కాకుంటే భావితరాల వారికి అన్యాయం చేసినట్లే అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం ముదిరాజ్ సంఘం నాయకులు ఆశన్న ముదిరాజ్, సగర సంగం నాయకులు శ్రీనివాస్, బీసీ సేన రాష్ట్ర కార్యదర్శి జే వి రావు, వాల్మీకి సంఘం నాయకులు నీలప్ప, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్ కుమార్, పట్టణ అధ్యక్షులు కేశవ్ ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శులు రవి, నరేష్ పాల్గొన్నారు.



వేగంగా గ్రంథాలయ భవన నిర్మాణ పనులు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని రెండవ రైల్వే గేట్ సమీపంలో రూ 1 కోటి నిధులతో నిర్మించే జిల్లా గ్రంధాలయ సంస్థ భవన నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయి. గతం లో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గా ఉన్న జంబురామన్ గౌడ్ నవంబర్ 9న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శంకుస్థాపన చేసిపనులుమొదలుపెట్టారు. ప్రస్తుతం బేస్మెంట్ లెవల్ పూర్తయి ఆర్ సి సి స్లాబ్ వేయడానికి సిద్ధంగా ఉంది. మరో 6 నెలలలో భవన నిర్మాణం పూర్తి అవుతుంది అనీ లైబ్రేరియన్ రామాంజనేయులు తెలిపారు. ప్రస్తుతం కేఎల్ఐ క్యాంపు లో ఉన్న గ్రంథాలయంలో స్థల ప్రభావం వల్ల పుస్తకాలు ఉంచడానికి స్థలం సరిపోవడం లేదని తెలిపారు. గ్రంధాలయంలో గ్రూప్-1,2,3,4 పుస్తకాల స్టడీ మెటీరియల్ ఐఎఎస్ ఐపీఎస్ తదితర పోటీ పరీక్షల నిమిత్తం విద్యార్థులు అభ్యసిస్తున్నారని తెలిపారు. కొత్త భవనం ప్రారంభమైతే ఎంతో సౌకర్యంగా ఉంటుందని పాఠకులకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నట్లు తెలిపారు.

మద్యం సేవించి వాహనం : ఎస్సై నాగరాజు



నవతెలంగాణ-అలంపూర్
మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఎస్సై నాగరాజు వాహనదారులకు సూచించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మద్యం సేవించడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వల్ల నేరపూరిత ఆలోచనలు కలుగుతాయని, అందువల్ల అనేక అగైత్యాలు జరిగాయని అన్నారు. ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, వాహనాలకు సంబంధించిన రిజిస్టర్ పత్రాలు, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, 18సంవత్సరాలు నిండని వారు వాహనాలు నడపరాదని సూచించారు. నిబంధనను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఆన్‌లైన్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, బ్యాంకు లావాదేవీల విషయంలో మొబైల్ ఫోన్ లకి వచ్చే ఓటిపిల ఇతరులకు వెల్లడించరాదని, అత్యవసర సమయంలో 100 నెంబర్ ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వడం వల్ల అత్యవసర సమయంలో ప్రమాదాల నుండి బయటపడవచ్చునని అన్నారు.

మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రియాంక ఎంపిక



గట్టు మండల కేంద్రానికి చెందిన ప్రియాంక మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించింది. మొదటిసారిగా వనపర్తి జిల్లా కోర్టుకు ప్రాసెస్ సర్వర్ ఉద్యోగానికి ఎంపికైంది ,తర్వాత రికార్డు అసిస్టెంట్ ఉద్యోగం సాధించింది , మూడో సారి ఇటీవల వెలువడిన గురుకుల ఫలితాల్లో పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచరుగా ఎంపికైంది. ప్రస్తుతం ఆమె వనపర్తి జిల్లా కోర్టులో రికార్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తుంది .కష్టపడి చదివితే సాధించలేనిది అంటూ ఏది ఉండదు ఓపికతో కష్టపడి చదివితే దేనినైనా సాధించవచ్చు. నేను మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడానికి నాకు ఎంతగానో కృషి చేసిన మా అమ్మ నాన్నకు మరియు నా భర్తకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఆడపిల్లలను చదివిస్తే ఏమి లాభం అని అనుకునే ఈ రోజుల్లో మా నాన్న నామీద నమ్మకం ఉంచి ఎంఎస్సీ బీఈడీ వరకు చదివిపించాడు. నా మ్యారేజ్ తరువాత కూడా నా భర్త నాకు గురుకుల కోచింగ్ ఇప్పించి నాకు ఎంతగానో కృషి చేశాడు నేను ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడానికి కృషి చేసిన మా కుటుంబ సభ్యులకు మా బంధువులకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. విషయం తెలుసుకున్న బల్గేర గ్రామానికి చెందిన ఎంపీటీసీ రూపావతి కిష్టప్ప మరియు మాజీ సర్పంచ్ సామెల్ యువకులు రాజు దోర్నాల వీరేష్ గట్టు భాస్కర్ ఆమెకు షాలువతో ఘన సన్మానం నిర్వహించారు ఇలాంటి నిరుపేద కుటుంబానికి చెందిన వారు గ్రామానికి మండలానికి ఒక మంచి పేరు తీసుకొచ్చిన ధన్యవాదాలు తెలియజేశారు